

చదువుకు తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రాలు



నందిగామ, ఏప్రిల్ 27: చదువుకు తొలిమెట్టు అంగన్వాడీ కేంద్రాలని, పిల్లలను 6సంవత్సరాల వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో వేయాలని సీడీపీవో నాగమణి అన్నారు. శనివారం నందిగామలో అంగన్‌వాడీ చిన్నారుల గ్రాడ్యుయేషన్‌డే నిర్వహించి పత్రాలందజేశారు. సూపర్‌వైజర్లు లక్ష్మీబాయి, విజయ, పద్మ, టీచర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా మర్రి వృక్షాలు



మొదలు కాలిన మర్రివృక్షం

చేవెళ్ల, ఏప్రిల్ 27 : గుర్తుతెలియని వ్యక్తులు చెట్ల మొదళ్లకు నిప్పు పెట్టడంతో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పక్కన పెద్ద పెద్ద మర్రి వృక్షాలు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డుపై ప్రయాణించే వారిపై ఈ చెట్లు విరిగిపడేట్లు ఉన్నాయని ప్రయణికులు భయపడుతున్నారు. చేవెళ్ల మండలం కేసారం-మల్కాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పక్కనున్న రెండు పెద్ద మర్రిచెట్లకు ఎవరో నిప్పు పెట్టడంతో మొదళ్లు కాలిపోయి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఉన్నతాధికారులు ప్రమాదకరంగా ఉన్న మర్రిచెట్లను వెంటనే తొలగించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

రూ.20,500 విలువైన మద్యం పట్టివేత



యాచారం పోలీసులు పట్టుకున్న మద్యం సీసాలు

యాచారం, ఏప్రిల్ 27: హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు వేర్వేరు చోట్ల తనిఖీలు, దాడుల్లో రూ.20,500 విలువైన మద్యాన్ని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నాగార్జునసాగర్-హైదరాబాద్ రహదారిపై మాల్ వద్ద యాచారం పోలీసులు శనివారం వాహనాల తనిఖీ చేస్తుండగా మదనాపురానికి చెందిన శివ(25) కారులో రూ.9,500 విలువైన మద్యం పట్టుబడింది. అలాగే గున్గల్ గేటు వద్ద వాహనాలు తనిఖీల్లో జాపాలకు చెందిన రాజు(24) పాల ఆటోలో రూ.7000 వేల విలువైన మద్యాన్ని పట్టుకున్నారు. అలాగే గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు తాటిపర్తిలో వెంకటమ్మ అనే మహిళ ఇంటిపై దాడిచేసి రూ.4వేల విలువైన మద్యాన్ని పట్టుకున్నారు. అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్న ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు సీఐ శంకర్‌కుమార్ తెలిపారు. దాడుల్లో ఎస్సైలు గోపాల్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేసవి వచ్చిందంటే ప్రైవేట్/కార్పొరేట్ కాలేజీలకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు దండుకునే సమయం వచ్చినట్టే. అటు పదో తరగతి పరీక్షలు పూర్తయితాయో లేదో.. ఇటు ప్రైవేట్ కాలేజీల్లో అడ్మిషన్లు మొదలెడతారు. నిజానికి పదో తరగతి పరీక్ష ఫలితాలొచ్చిన తరువాతే.. అదీ ఇంటర్ బోర్డు ఉత్తర్వుల మేరకే అడ్మిషన్లు తీసుకోవాలి. కానీ, కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలు అవేమీ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ, ఇంటర్ బోర్డు నిబంధనలను లెక్కచేయడం లేదు. పైగా.. సీటు ముందస్తు రిజర్వ్ పేరిట విద్యార్థుల నుంచి రూ.10,500 వసూలు చేస్తున్నారు. డే స్కాలర్/హాస్టల్ విద్యార్థుల నుంచి లక్షల్లో ఫీజులుగుంజుతున్నారు. అరకొర వసతులున్న కాలేజీలో డే స్కాలర్‌కు రూ.లక్ష నుంచి 1.2లక్షల వరకు, హాస్టల్ విద్యార్థులకు కల్పించే వసతులను బట్టి రూ.2.5లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ కాలేజీల ఫీజు దందాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



సీట్ల దందా!

కార్పొరేట్ కాలేజీల మాయ

- టెన్త్ ఫలితాలకు ముందే ప్రవేశాలు
- రూ.లక్షల్లో ఫీజుల వసూలు!
- ఆన్‌లైన్ తరగతులూ షురూ
- అపార్ట్‌మెంట్లు, ఇరుకైన గదుల్లో బోధన
- పట్టించుకోని ఇంటర్ బోర్డు అధికారులు

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కార్పొరేట్ జూనియర్ కాలేజీల యాజమన్యాలు సీట్లు అయిపోతున్నాయంటూ కృత్రిమ డిమాండ్ సృష్టించి అక్రమంగా ఫీజులు పెంచుతూ సొమ్ము చేసుకుంటున్నారు. అడ్వాన్స్ బుకింగ్ పేరుతో సీట్లను బ్లాక్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శివారులోని కాలేజీల్లో ఇప్పటికే 2024-25 సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు అయిపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇప్పుడు ప్రవేశాలు తీసుకుంటేనే ఫీజు రాయితీ ఇస్తాం.. లేదంటే తర్వాత ఫీజు పెరుగుతుందంటూ తల్లిదండ్రులను, విద్యార్థులను కాలేజీల యాజమాన్యాలు పరుగులు పెట్టిస్తున్నారు. ఆలస్యంగా వచ్చిన వారినుంచి భారీగా ఫీజులు దండుకుంటున్నారు. మంచి కాలేజీలో సీటు దొరకదేమోనన్న ఆందోళనలో తల్లిదండ్రులు కాలేజీ యాజమాన్యం చెప్పినంత ఫీజు చెల్లించి సీట్లు పొందుతున్నారు. ముందస్తు సీటు రిజర్వేషన్ పేరిట రూ.10,500 తీసుకుంటున్నారు. అలాగే హాస్టల్లో ఉండబోయే విద్యార్థుల నుంచి భారీగా ఫీజు వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఒక్కో గ్రూపులో 60 మందికి పైగా విద్యార్థులను కూర్చోబెట్టి చదువు చెబుతున్నారు. ఇంతగా ఫీజు కట్టి విద్యార్థులు కాలేజీల్లో చేరినా.. వారిపై వ్యక్తిగత శ్రద్ధ అనేదే లేకుండాపోతోంది. 2024-25 జూనియర్ కాలేజీల విద్యా సంవత్సరాన్ని జూన్ ఒకటి నుంచి ప్రారంభించాలని ప్రభుత్వం, ఇంటర్ బోర్డు ఇప్పటికే ఖరారు చేసినా.. సెలవు రోజుల్లోనే కార్పొరేట్ కళాశాలలు ఆన్‌లైన్ తరగతులు ప్రారంభించి ఫీజులు రాబడుతున్నాయి. ఇంటర్ బోర్డు నిబంధనలను, నిర్ణయాలను ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలు ఏమాత్రం లెక్కచేయడం లేదనే దానికి ఇవన్నీ నిదర్శనాలే! అపార్ట్‌మెంట్లలో, ఇరుకిరుకు గదుల్లో కాలేజీలు కొనసాగుతున్నా.. అధికారులు అస్సలు పట్టించుకోవడం లేదు. కాలేజీ నిర్వహణకు అనుకూలంగా లేని ప్రదేశాలు, బిల్డింగుల్లో ప్రైవేట్ కాలేజీలను నడుపుతున్నారు. వాటిల్లో విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. జైల్లో ఖైదీలను వేసినట్టుగా గదుల్లో కూర్చోబెట్టి బోధన సాగిస్తున్నారు. విద్యార్థులు ఉదయం 9గంటలకు కాలేజీల్లోకి వెళ్లారంటే సాయంత్రం ఐదు తర్వాతే బయటకొస్తున్నారు. కాలేజీలకు గ్రౌండ్ గానీ, చుట్టూ ఖాళీ ప్రదేశాలు గానీ లేని కమర్షియల్ బిల్డింగుల్లో రోడ్ల పక్కన కాలేజీలు నిర్వహిస్తున్నారు. వాహనాల రణగొణ ధ్వనుల మధ్య ఉన్న బిల్డింగుల్లో కొనసాగుతున్న కాలేజీలతో విద్యార్థుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. అధ్యాపకులు చెప్పింది విని అర్థం చేసుకునే ప్రశాంత పరిస్థితి సైతం కొన్ని కాలేజీల్లో ఉండడం లేదంటే అతిశయోక్తి కాదు. ఫీజుల్లో తగ్గింపే లేదు.

అడ్మిషన్ షెడ్యూల్‌కు ముందుగానే ప్రవేశాలు

షెడ్యూల్ ప్రకటనకు ముందుగానే అడ్మిషన్లు ఇస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవడంలో ఇంటర్ బోర్డు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కార్పొరేట్ కాలేజీల దందాను అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటర్ బోర్డు అధికారులను కోరుతున్నారు. వాస్తవానికి పదో తరగతి పరీక్షలు ముగిసి, ఫలితాలు వెల్లడించిన తర్వాతే ఇంటర్ బోర్డు ప్రవేశాల నోటిఫికేషన్ జారీ చేస్తుంది. అప్పుడే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారు. కానీ, కార్పొరేట్ కాలేజీలు ఇప్పటికే అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నాయి. ఇది బోర్డు నిబంధనలకు విరుద్ధం. 'అడ్మిషన్లు ప్రారంభించబడినవి' అని ఫ్లెక్సీలు, బోర్డులు పెట్టుకొని, కరపత్రాలు, వాల్‌పోస్టర్ల ద్వారా, వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ప్రచారం చేసుకుంటున్నా అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యం. ఇంటర్ బోర్డు అధికారుల పర్యవేక్షణ లోపం, కాలేజీలను అదుపుచేయకే ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల ఇష్టారాజ్యం నడుస్తోందని, ప్రైవేట్ విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ లేకుండా పోతోందని, కాలేజీలు ఇష్టారాజ్యంగా ఫీజుల వసూళ్లు, తరగతుల నిర్వహణ, ముందుగానే అడ్మిషన్లు వంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫీజులు తడిసి మోపెడు!

కార్పొరేట్ కళాశాలల్లో గ్రూపులను బట్టి ఫీజులు నిర్ణయిస్తున్నారు. క్లాస్ రూమ్‌లలో ఏసీ, సెమీ ఏసీల పేరిట ఒక్కో విద్యార్థి నుంచి ఫీజు వసూలు చేస్తున్నారు. ప్రవేశాలు పొందిన విద్యార్థుల నుంచి రూ.3లక్షలపైన వసూలు చేస్తున్నారు. ఐఐటీ, మెయిన్స్, జేఈఈ, నీట్ కోచింగ్‌కు ప్రత్యేకం. ఒక్కో విద్యార్థి వద్ద రూ.2.3లక్షల నుంచి రూ.2.6లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. హాస్టల్ విద్యార్థులకు అదనంగా రూ.26వేల వరకు దోబీ, ఇతరత్రా అవసరాల పేరిట దండుకుంటున్నారు. నాన్ ఏసీకి రూ.1.9లక్షల నుంచి రూ.2లక్షల వరకు వసూలు చేస్తున్నారు. అయితే, ఇంత మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నా.. విశాలమైన స్థలం లేకపోగా అపార్టుమెంట్‌లో, ఇరుకు గదుల్లోనే తరగతులు కొనసాగిస్తున్నారు.

అనుమతి లేకున్నా..

ఇంటర్ ప్రవేశాలపై కళాశాలల యాజమాన్యాలు మాయాజాలాన్ని ప్రదర్శిస్తున్నాయి. అఫిలియేషన్(అనుమతి) లేకున్నా తమ కళాశాలలో చేరాలంటూ విద్యార్థులపై ప్రలోభాలు, ఒత్తిడి తెస్తున్నాయి. విద్యార్థి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు లేకుండానే అడ్మిషన్లు చేపడుతున్నారు. గుర్తింపు పొందాలంటే ఆట స్థలం(ప్లేగ్రౌండ్), అగ్నిమాపక అనుమతులు, కాలుష్యం భవన పటిష్ఠత, ట్రాఫిక్ తదితర ధ్రువీకరణ పత్రాలు అవసరం. బోధకులు, సిబ్బంది, వివరాలన్నీ ఉంటేనే అనుబంధ గుర్తింపు లభిస్తుంది. కళాశాలల్లో అన్ని సౌకర్యాలుంటేనే అనుమతులు ఇస్తారు. ఇందులో గుర్తింపు సిఫారసు చేయరు. ఒకచోట బోధన చేస్తున్న అధ్యాపకులు, మరోచోట పనిచేయడానికి వీల్లేదు. అనుమతి పొందిన వారే కళాశాలలు నిర్వహించాల్సి ఉంటుంది.

కమనీయం లక్ష్మీనారాయణుడి కల్యాణం

- వెంకటాపూర్‌లో పరిణయోత్సవం
- తరలివచ్చిన భక్తులు



కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు, పాల్గొన్న దంపతులు

తలకొండపల్లి, ఏప్రిల్ 27: మండల పరిధి వెంకటాపూర్‌లోని ప్రసిద్ధ శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శనివారం లక్ష్మీనారాయణుల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల భక్తులు తరలివచ్చారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ చైర్మన్ తిరుమణి శేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ బి.అంజన్‌రెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు వసతులు ఏర్పాటు చేశారు. ఆలయ నిర్వాహకులు స్వామి వారి విగ్రహాలను ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి-సునీత, ఆలయ చైర్మన్ శేఖర్‌గౌడ్-సరస్వతి దంపతులు కల్యాణ క్రతువు పెద్దలుగా వ్యవహరించారు.అర్చకులు యాదగిరి, నర్సింహశాస్త్రి, కామేశ్వరమూర్తి కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు, మహిళలు తలంబ్రాలతో హాజరయ్యారు. స్వామి వారల కల్యాణానంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రామానికి చెందిన గొనుల సౌమ్య-శేఖర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి పల్లకీసేవ, బండ్లు తిప్పే కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేశ్‌యాదవ్, ఆలయ నిర్వాహకులు, నాయకులు కాసు శ్రీనివాస్‌రెడ్డి, డోకూరు ప్రభాకర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, అంజన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, అంజయ్య, రాము, లక్ష్మయ్య, శేఖర్, రాఘవేందర్, రాజు, మహేశ్, కృష్ణయ్య పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న మహిళలు

ఎండల దృష్ట్యా ఉదయం 11గంటలకే పనులు ముగించాలి



ముకునూరులో ఉపాధి పనులను పరిశీలిస్తున్న డీసీ రవీందర్, తదితరులు

ఇబ్రహీంపట్నం/మంచాల, ఏప్రిల్ 27 : వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 6గంటలకే కూలీలు పనిప్రారంభించి ఉదయం 11గంటలకల్లా పనిముగించుకుని ఇళ్లకు వెళ్లాలని పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ సూచించారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలం ముకునూరులో డీఆర్‌డీవో శ్రీలత, అదనపు డీఆర్‌డీవో సుభాషిణితో కలిసి ఉపాధి పనులను పరిశీలించారు. కుంటకట్ట పనులను చూశారు. నర్సరీలో అన్ని రకాల మొక్కలను పెంచాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా నాటేందుకు రావి, వేప, కానుగ, గుల్‌మోర్, సిసులాంటి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు అందుబాటులో ఉంచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కూలీలకు సౌకర్యాలు కల్పించకుంటే కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామన్నారు. వీరి వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీడీ సక్రియానాయక్, ఏపీవో తిరుపతిచారి, ఈసీ రవికుమార్, టెక్నికల్ అసిస్టెంట్ ఇందిర ఉన్నారు. అంతకు ముందు డిప్యూటీ కమిషనర్ మంచాల మండలం తాళ్లపల్లిగూడలో పనులను పరిశీలించారు. కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత కొలతల మేరకు కూలీలు పనులు చేయాలని రవీందర్ తెలిపారు. అలా పనిచేస్తే కూలీలకు రూ.300 దినసరి వేతనం అందుతుందని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో శంకర్, డీఎల్‌పీవో సాధన, ఏపీడీ సక్రియా, ఏపీవో వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.

రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి శశాంక

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 27 : సాధారణ, పోలీస్ పరిశీలకుల సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి, శశాంక, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి నిర్వహించారు. చేవేళ్ల పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శనివారం రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, రాజేందర్ కుమార్ కటారియా, పోలీసు పరిశీలకులు కాలురామ్ రావత్‌ల సమక్షంలో పూర్తి చేశారు. కలెక్టర్లు శశాంక, సి.నారాయణరెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా కలెకరేట్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించగా జనరల్ అబ్జర్వర్ ర్యాండమైజేషన్‌ను నిశితంగా పరిశీలించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, వోపీఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 3,306 పోలింగ్ కేంద్రాలుండగా, విధులకు 15,224మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో పోలింగ్‌నిర్వహణకు ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒకటి చొప్పున దివ్యాంగుల బృందం, యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేశామని వివరించారు. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్‌చే పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

రెండో విడత శిక్షణకు ఏర్పాట్లు

మే 1, 2వ తేదీల్లో రెండో విడత శిక్షణకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్లు పరిశీలకులకు వివరించారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా పూర్తిచేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, డీఆర్వో సంగీత, ఎస్‌ఐసీ అధికారి స్వర్ణలత, ఆర్డీవోలు, సూరజ్‌కుమార్, అనంతరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సేమ్ టు నేమ్!



- చేవెళ్లలో ఇద్దరు విశ్వేశ్వర్‌రెడ్డిలు, రంజిత్‌రెడ్డిల నామినేషన్ దాఖలు
- ఉపసంహరించుకుంటారా? లేక బరిలో ఉంటారా?
- ఒకే పేరున్న వారితో గెలుపుపై ప్రభావం?
- ప్రధాన పార్టీ అభ్యర్థుల గుండెల్లో గుబులు!

(ఆంధ్రజ్యోతి,రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 27): ఒకే పేరుతో ఇద్దరుంటే ఎంత కన్ఫ్యూజన్ ఉంటుందో మనకు అనుభవమే. శ్రీను అనే పేరుతో ఇద్దరుంటే ఎవరిని ఎలా పిలవాలో తెలియక తికమక పడుతుంటాం. అందుకే చిన్న శ్రీను, పెద్ద శ్రీను అని ఏవో తగిలించి పిలుస్తుంటాం. కానీ.. ఎన్నికల్లో మాత్రం ఒకే పేరుతో ఒక్కరికి మించి అభ్యర్థులుంటే ఓటర్లు తికమక పడడం సహజం. కొన్నిసార్లు ఒకే పేర్లతో రాజకీయ పార్టీల అభ్యర్థుల గెలుపుపైనా ప్రభావం చూపొచ్చు. డబుల్ పేర్లు ప్రధాన పార్టీ అభ్యర్థుల గుండల్లో గుబులు రేపుతోంది. ప్రత్యర్థులను దెబ్బకొట్టాలనే ఒకే పేరున్న వారితోస్వతంత్రులుగా నామినేషన్లు వేయిస్తుంటారు. ఈ నెల 18 నుంచి 25 వరకు చేవెళ్ల లోక్‌సభ స్థానానికి నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. 26న పరిశీలన పూర్తిచేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు సహా 46మంది బరిలో ఉన్నారు. చేవెళ్ల మండలం ధర్మసాగర్‌కు చెందిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ నుంచి కర్మన్‌ఘాట్‌కు చెందిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నామినేషన్ వేశారు. డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేయగా, ఇదే పేరుతో దుండిగల్‌కు చెందిన రంజిత్‌రెడ్డి గాదె రెవెల్యూషనరీ సోషలిస్టు పార్టీ నుంచి నామినేషన్ వేశారు. విత్‌డ్రాకు ఈ నెల 29 తేదీ వరకు గడువుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు వారి పేరుతో ఉన్న వారిని ఉపసంహించే విధంగా యత్నాలు చేస్తున్నట్లు సమచారం. సేమ్ నేమ్‌తో ఉన్న విశ్వేశ్వర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డిలు నామినేషన్ ఉపసంహరించుకుంటారా? లేక బరిలో ఉంటారా? అనే విషయం త్వరలోనే తేలనుంది.

జిల్లా ఓటర్లు 36,23,960

- ఓటరు అనుబంధ జాబితా విడుదల
- శేరిలింగంపల్లిలో 7,58,102 మంది ఓటర్లు
- కొత్తగా చేరిన ఓటర్లు 78,274 మంది
- పేర్లు తొలగించిన ఓటర్ల సంఖ్య 45,434



రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 27 : కేంద్ర ఎన్నికల సంఘం అనుబంధ ఓటరు జాబితాను విడుదల చేసింది. అనుబంధ జాబితా ప్రకారం తాజాగా జిల్లాలో 36,23,960 మంది ఓటర్లు ఉన్నారు. ఓటరు నమోదుకు ఈ నెల 15వ తేదీ వరకు అందిన దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోపు పరిష్కరించి అర్హులకు ఓటు హక్కు కల్పిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 8న విడుదలైన ఓటరు తుది జాబితాకు అనుబంధ జాబితాను రూపొందించారు. ఫిబ్రవరిలో విడదల చేసిన తుది జాబితా ప్రకారం జిల్లా ఓటర్లు 35,91,120 ఉన్నారు. అత్యధికంగా శేరిలింగంపల్లిలో 7,58,102 ఓటర్లు ఉన్నారు. ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు 302, సర్వీసు ఓటర్లు 56, పీడబ్ల్యూ ఓటర్లు 45,745 ఉన్నారు. ఇదిలా ఉండగా మృతిచెందిన వారు, వలస వెళ్లిన ఓటర్లను ఓటరు జాబితాల నుంచి తొలగించారు. జిల్లాలో మొత్తం 45,434 ఓటర్లును తొలగించారు. అందులో అత్యధికంగా శేరిలింగంపల్లిలో 16,604 మంది ఓటర్ల పేర్లను తొలగించారు.

నియోజకవర్గం	కొత్త ఓటర్లు	తొలగించిన ఓట్లు	మొత్తం ఓటర్లు
ఇబ్రహీంపట్నం	5,849	3,555	3,39,341
ఎల్బీనగర్	8,945	4,632	6,04,763
మహేశ్వరం	9,239	8,476	5,56,741
రాజేంద్రనగర్	17,927	5,342	6,12,170
శేరిలింగంపల్లి	27,033	16,604	7,58,102
చేవెళ్ల	3,455	2,582	2,69,960
కల్వకుర్తి	3,661	2,218	2,44,405
షాద్‌నగర్	2,165	2,025	2,38,478
మొత్తం	78,274	45,434	36,23,960

కొత్త ఓటర్లు 78,274



18 ఏళ్లు నిండి యువకులు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ఓటు హక్కు పొందేందుకు ఉత్సాహం చూపారు. లోక్‌సభ ఎన్నికల్లో అర్హులైన యువత ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం లాస్ట్ చాన్స్‌గా ఈ నెల 15 వరకు అవకాశం కల్పించడంతో యువకులు పెద్ద సంఖ్యలో ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకున్నారు. ఆన్‌లైన్/ఆఫ్‌లైన్లలో దరఖాస్తు చేసుకున్నారు. అనుబంధ జాబితాలో 78,274 మంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. శేరిలింగంపల్లిలో అత్యధికంగా 27,033 మంది, అత్యల్పంగా షాద్‌నగర్‌లో 2,165 మంది కొత్తగా నమోదయ్యారు.

బాలసదనం సందర్శన

పరిగి, ఏప్రిల్ 27: పరిగిలోని బాలసదనాన్ని శనివారం పరిగి మున్సిఫ్ కోర్టు న్యాయాధికారి నాగుల శిల్ప శనివారం ఆకస్మికంగా సందర్శించారు. బాలసదనంలో ఉండే బాలికలతో న్యాయాధికారి మాట్లాడారు. విద్య, వసతుల కల్పనపై ఆరా తీశారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న న్యాయాధికారి నాగుల శిల్ప

కళాశాలల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో కార్పొరేట్ కళాశాలల పథకం కింద జూనియర్ కళాశాలల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్ కుమార్ కోరారు. ఈ పాస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెండు రోజుల గడువు మిగిలి ఉందన్నారు. దరఖాస్తు చేసుకున్న కళాశాలలను మే 3న తనిఖీ చేసి మే 8న ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

ఎంసీఎంసీ కేంద్రం, కంట్రోల్ రూమ్ పరిశీలన

● వివరాలు అడిగి తెలుసుకున్న ఎన్నికల, పోలీస్, వ్యయ పరిశీలకులు



ఎంసీఎంసీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పరిశీలకులు

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 27 : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలను సందర్భంగా కలెక్టరేట్‌లోని మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) సెంటర్‌తో పాటు కంట్రోల్ రూమ్‌ను ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా, పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్, వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్రాలు శనివారం పరిశీలించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ ద్వారా చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసీఎంసీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఐడీవోసీలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. 1950 టోల్‌ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరును గమనించారు. చెక్‌పోస్టుల వద్ద ఎస్ఎస్‌టీ బృందాల పని తీరు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌లో జీపీఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని గమనించారు. అబ్జర్వర్ల వెంట కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ, ఇతర అధికారులున్నారు.

ఫిర్యాదులు, సూచనలకు

అందుబాటులో ఎన్నికల పరిశీలకులు : కలెక్టర్ శశాంక

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక సూచించారు. సాధారణ పరిశీలకులుగా రాజేందర్ కుమార్ కటారియా(ఐఏఎస్) వ్యవహరిస్తున్నారని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయాలనుకునేవారు జనరల్ అబ్జర్వర్ సెల్ నెంబర్ 7032666271లో సంప్రదించవచ్చని సూచించారు. అదేవిధంగా పోలీసు పరిశీలకులుగా కాలురామ్ రావత్, ఐపీఎస్ వ్యవహరిస్తున్నారని, సెల్‌నెంబర్ 7032666272 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. వ్యయ పరిశీలకులుగా, రాజీవ్‌చావ్రా, ఐఆర్ఎస్, పి.సెంథిల్ కుమార్, ఐఆర్ఎస్, వ్యవహరిస్తున్నారని, రాజీవ్‌చావ్రా సెల్‌నెంబర్ 7032666274 పి.సెంథిల్ కుమార్ నెంబర్ 7032666273 ద్వారా వ్యయ అబ్జర్వర్లను సంప్రదించవవచ్చని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు అబ్జర్వర్లు నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని, సెలవు దినాల్లో మినహాయించి మిగితా అన్ని రోజుల్లో నిర్ణీత సమయాల్లో పరిశీలకులను సంప్రదించవచ్చని తెలిపారు.

ఎన్నికల పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా ఐఏఎస్ పోలీస్ పరిశీలకులు కాలు రామ్ రావత్, ఐపీఎస్, వ్యయ పరిశీలకులు, రాజీవ్ చావ్రా, ఐఆర్ఎస్‌లకు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ పూలబొకేలు అందించి ఘనస్వాగతం పలికారు.

యువత మద్దతు మోదీకే..

● చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి

శంషాబాద్, ఏప్రిల్ 27 : దేశంలోని కోట్లాది యువతీ యువకులంతా నరేంద్రమోదీకి మద్దతుగా నిలిచారని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని వైఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం బీజేపీ యువమోర్చా సమ్మేళనం జరిగింది. విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మోదీ సర్కార్ ఎందరో యువతీ యువకులకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, ముద్రా లోన్ల ద్వారా స్వయం ఉపాధిశక్తిని పెంపొందించిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మోదీ సర్కారును అబాసుపాలు చేసేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని, ఎదుర్కొనేందుకు మోదీవెంట యువత నిలబడాలన్నారు. కాంగ్రెస్ మతతత్వ రాజకీయాలు చేస్తూ బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేస్తుందన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలందరని సమానంగా చూసిందని అన్నారు.

మైనార్టీలను ఆదుకున్నది బీజేపీనే

దేశంలో ముస్లిం మైనార్టీలను ఆదుకున్న ఘనత కేవలం బీజేపీకే దక్కుతుందని కొండా అన్నారు. పీఎం ఆవాస్ యోజన పథకంలో భాగంగా 31 శాతం, ముద్రా లోన్ల ద్వారా 37 శాతం మంది ముస్లింలు లబ్ధిదారులుగా ఉన్నారన్నారు. నరేంద్రమోదీకి పోటీగా నిలబడలేకనే రాహుల్‌గాంధీ కేరళలోని వయనాడ్‌కు పారిపోయారని ఎద్దేవా చేశారు. నరేంద్రమోదీ పిలుపు ఇచ్చినట్లుగా బీజేపీ 400 ఎంపీ స్థానాలు గెలుచుకోబోతుందని విశ్వేశ్వరరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 12 ఎంపీ స్థానాలను గెలుచుకుంటుందన్నారు. రంజిత్‌రెడ్డి తనవెంట 4 లక్షల మంది ముస్లిం మైనార్టీల ఓటర్లున్నారని సంబరపడి పోతున్నారని, వారికి ఇక్కడున్న యువకులే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి గణేశ్, కార్యవర్గ సభ్యులు ప్రేంరాజ్, జంగయ్య, కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యనాయకులున్నారు. విశ్వేశ్వర్‌రెడ్డి తప్పక విజయం సాధిస్తాడని నాయకులు డాక్టర్ ప్రేంరాజ్, ఎస్.శంకరప్ప, దేవేందర్‌లు ధీమా వ్యక్తం చేశారు. శంషాబాద్‌లోని ప్రచార కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రంజిత్‌రెడ్డి మాటలు ఎవ్వరూ నమ్మడం లేదన్నారు. జ్ఞానేశ్వర్ ఎంత ప్రచారం చేసినా విజయం సాధించలేరని చెప్పారు.



శంషాబాద్ : మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మోదీ గాలి తెలంగాణలో కూడా వీస్తోంది

మాదాపూర్ (ఆంధ్రజ్యోతి): దేశంతో పాటు తెలంగాణలోనూ మోదీ వేవ్(గాలి) కనిపిస్తుందని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మాదాపూర్, హైదర్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ముస్లింల ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. ఎంఐఎం పార్టీ కన్నా కాంగ్రెస్‌కే ముస్లిం వర్గాల ఓట్లు అధికంగా పోలవుతాయని, కాంగ్రెస్ పార్టీ పచ్చి మతతత్వ పార్టీ అని విమర్శించారు. మియాపూర్ ప్రాంతంలోని దివ్యశక్తి అపార్ట్‌మెంట్, మయూరి నగర్‌పార్క్, వేర్టెక్స్ ప్రైడ్, హైదర్‌నగర్ పరిధిలోని వశిష్ట అపార్ట్‌మెంట్, కావ్య గ్రీన్ అపార్ట్‌మెంట్, వెర్టెక్స్ ప్రెసెంట్, వేర్‌టెక్స్ కళ్యాణ్ రెసిడెన్సీ, ఎస్సార్ రెసిడెన్సీ, జలవాయువిహార్ కమ్యూనిటీహాల్ తదితర ప్రాంతాల్లో ఓటర్లను కలిసి ఓటు వేయాలని కోరారు.



వికారాబాద్ : సిద్దులూరులో ప్రచారం చేస్తున్న విశ్వజిత్‌రెడ్డి

చేవెళ్లలో బీజేపీదే విజయం

వికారాబాద్ : చేవెళ్లలో బీజేపీ గెలుపు ఖాయమని విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు విశ్వజిత్‌రెడ్డి అన్నారు. సిద్దులూరు, కోటాలగూడం, పీరంపల్లి, పులుసుమామిడి, పాతూరు, రామారెడ్డిగూడ, బురాన్‌పల్లి, తండా, గొట్టిముక్కుల, ద్యాచారం, ఐనాపూర్, జైదుపల్లి, గోధుమగూడలో ప్రచారం చేశారు. పెండ్లిమడుగు మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ నందు, నాయకుడు గోపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి మునిసిపాలిటీలోని ఆలంపల్లి రాఘవేంద్రకాలనీలో పట్టణాధ్యక్షుడు నరోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

కొండా గెలుపునకు కృషి చేయాలి

మొయినాబాద్ రూరల్/మోమిన్‌పేట్ : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్‌లోని కంజర్ల మాల్‌లో నియోజకవర్గ ఓబీసీ మోర్చా సామాజిక సమ్మేళనం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కన్వీనర్ వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆచారి మాట్లాడుతూ ఎన్టీఆర్ బీసీల ఆర్థికాభివృద్ధికి 33 శాతం రిజర్వేషన్లు తీసుకువస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 4 శాతం తగ్గించిందన్నారు. అనంతరం అమ్డాపూర్‌లో పర్యటించిన విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీజేపీలో చేరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్, ఈశ్వరప్ప, కంజర్ల ప్రకాష్, రత్నం, నాయకులున్నారు. మోమిన్‌పేట్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి కొల్కుందలో ప్రచారం చేశారు. మల్లేశ్‌యాదవ్, తదితరులున్నారు.

చేవెళ్ల గడ్డ.. బీజేపీ అడ్డా : ఎంపీపీ

యాలాల/చేవెళ్ల/పూడూరు/కందుకూరు : చేవెళ్ల గడ్డ.. బీజేపీ అడ్డా అని ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అన్నారు. యాలాల మండల శాఖ ఆధ్వర్యంలో అన్నాసాగర్, బానాపూర్, అడాల్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి మధు, రమ్యానాయక్, రఘు, కార్యకర్తలున్నారు. అలాగే జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మండలాధ్యక్షుడు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి చేవెళ్ల మండలం న్యాలట, సింగప్పగూడలో ప్రచారం చేశారు. పూడూరు మండలం చీలాపూర్‌లో నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు మల్లేష్ పటేల్, మండలాధ్యక్షుడు రాఘవేందర్, చీలాపూర్ బూత్ అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగింది. విశ్వేశ్వర్‌రెడ్డి విజయం కోసం కార్యకర్తలు, నాయకులు ఇరవై రోజులు శ్రమిస్తే.. వందేళ్ల అభివృద్ధికి ప్రధాని మోదీ కృషి చేయనున్నట్లు ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు. మండల శాఖ అధ్యక్షుడు అశోక్ గౌడ్ అధ్యక్షతన కందుకూరులో ఏర్పాటుచేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర నాయకులు సుధాకర్‌శర్మ, కె.జంగయ్యయాదవ్, తదితరులున్నారు. కాగా, పార్టీ నాయకులు తనను చిన్న చూపు చూస్తున్నారని ఎంపీపీ మంద జ్యోతి అన్నారు. సమావేశంలో బ్యానర్‌పై తన ఫొటోను వాడలేదని సభా వేదికపైకి ఎక్కకుండా అలిగి వెళ్లిపోయారు.

50 కిలోల గంజాయి పట్టివేత

శంషాబాద్, ఏప్రిల్ 27 : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పట్టణ కోత్వాల్‌గూడ చెన్నమ్మ హోటల్ వద్ద ఔటర్ రింగురోడ్డు-సర్వీసు రోడ్డు పరిధిలో శనివారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఓ కారును ఆపి తనిఖీ చేయగా అందులో గంజాయి బ్యాగులు లభించాయి. పట్టుబడిన గంజాయిని తూకం వేయగా 50కిలోలుగా తేలింది. గంజాయిని స్వాధీనం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు దర్యాప్తును ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, గంజాయిని ఎక్కడి నుంచి తరలిస్తున్నారు? అనే వివరాల కోసం పోలీసులు నిందితుడిని విచారిస్తున్నారు.

ప్రయాణికులే దేవుళ్లు

● ఆర్టీసీ ఈడీ పురుషోత్తమ్ నాయక్ ● సంస్థకు కొత్తగా 2,100 బస్సులు

షాద్‌నగర్, ఏప్రిల్ 27: ఆర్టీసీ సంస్థకు ప్రయాణికులే దేవుళ్లని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ అన్నారు. శనివారం షాద్‌నగర్ బస్ డిపో ఆవరణలో ఏర్పాటుచేసిన మహబూబ్‌నగర్ రీజియన్ ప్రగతి చక్ర అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ఉత్తమ ప్రతిభ కనబర్చిన 31 మంది డ్రైవర్లు, కండక్టర్లకు అవార్డులు ప్రదానం చేశారు. అనంతరం పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రతి ఒక్క ప్రయాణికుడితో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. ఆర్టీసీ ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రయాణికులు చెయ్యి ఎత్తినచోట బస్సులను ఆపాలని తెలిపారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరగడం వల్ల ఆర్టీసీ సంస్థ ఆదాయం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు. బస్సుల కొరతను అధికమించడానికి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం 2,100 బస్సులను మంజూరు చేసిందని, కొన్ని బస్సులను కూడా షాద్‌నగర్ డిపోకు అందజేయడంతో పాటు సిబ్బంది కొరతను తీర్చడానికి కొత్తగా నియామకాలు చేపడుతామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, షాద్‌నగర్ డిపో మేనేజర్ ఉషతో పాటు గద్వాల్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, మహబూబ్‌నగర్ బస్ డిపో మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈడీ పురుషోత్తం నాయక్

కాంగ్రెస్‌ను గెలిపించాలి : రంజిత్‌రెడ్డి

● జోరుగా లోక్‌సభ ఎన్నికల ప్రచారం



వికారాబాద్ : మాట్లాడుతున్న ప్రసాద్‌కుమార్

కందుకూరు, ఏప్రిల్ 27 : సంక్షేమ పథకాల అమలుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని.. ఐదేళ్లుగా చేవెళ్ల ప్రజలకు సేవలు అందించానని.. మరోసారి తనకు ఎంపీగా అవకాశం ఇవ్వాలని రంజిత్‌రెడ్డి ఓటర్లను కోరారు. శనివారం మండలంలోని సరస్వతిగూడ, లేమూరు, తిమ్మాపురం, రాచులూరు, గూడూరు, పులిమామిడి, నేదునూరులో మాజీ ఎమ్మెల్యేలు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డిలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు రంజిత్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కూడా కాకుండానే ప్రతిపక్షాల నేతలు కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఇందుకోసం ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.15వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఏటా 3,700 ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఐదేళ్ల కాలంలో 18,500 ఇళ్లను నిర్మించడానికి రేవంత్‌రెడ్డి కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆగస్టు 15 లోపు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షాలు మాత్రం రాజకీయంగా లబ్ధి పొందడానికి తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తనకు చేవెళ్ల పార్లమెంట్ ప్రజల సమస్యలు క్షుణ్ణంగా తెలుసని, ఎంపీగా మరోసారి అవకాశమిస్తే సమస్యలను పూర్తిస్థాయిలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దెబ్బడగూడ గ్రామానికి చెందిన ఎల్మటి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, సరికొండ మల్లేష్, కృష్ణనాయక్, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, వైఎస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు నర్సింహచారి, నాయకులు ఈశ్వర్‌గౌడ్, సన్నీళ్ల నర్సింహ, ఎండీ అఫ్జల్‌బేగ్, తదితరులు పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డిని గెలిపించాలి : స్పీకర్

వికారాబాద్ : పేదల కోసం పనిచేసే నాయకుడు రంజిత్‌రెడ్డి అని, ఎన్నికల్లో ఆయన్ను గెలిపించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికారాబాద్ పట్టణంలోని క్లబ్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఆయన పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ఏ ఒక్క హామీ నెరవర్చలేదన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్ వెంట ఉన్నారన్నారు. రాహుల్ ప్రధాని కావాలంటే తెలంగాణలో 14 స్థానాలు గెలుచుకోవాలన్నారు. ఎస్సీసెల్ స్టేట్ చైర్మన్ ప్రీతమ్‌బాబు, బంట్వారం జడ్పీటీసీ సంతోషరాజు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దు

యాలాల/ తాండూరు/ పరిగి/ పూడూరు/ చేవెళ్ల : బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. యాలాల మండలం కోకట్, పగిడ్యాల్, ముద్దాయిపేట్, దేవనూరు, యాలాల, జుంటుపల్లి, తిమ్మాయిపల్లి, చెన్నారంలో ప్రచారం నిర్వహించారు. యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు నర్సిరెడ్డి, నాయకులున్నారు. అదేవిధంగా తాండూరు మున్సిపల్ పరిధిలో రంజిత్‌రెడ్డికి మద్దతుగా మహిళ కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీతారెడ్డి, ఎమ్మెల్యే సతీమణి అరుణ, సుజాత, సునిత సంపత్, శోభారాణి, స్వప్న పరిమళ్, కౌన్సిలరున్నారు. రంజిత్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని పీసీసీ సభ్యుడు రిత్విక్‌రెడ్డి కోరారు. పరిగి మండలం రాపోల్‌లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలాధ్యక్షుడు బి.పరుశరాం రెడ్డి, తదితరులున్నారు. పూడూరు మండలం సోమన్‌గుర్తిలో రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ రాకంచర్ల మాజీ సర్పంచ్ పెంటయ్య ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఎంపీటీసీ దేవికాశివారెడ్డి, రఘురాంరెడ్డి, భాస్కర్, తదితరులున్నారు. చేవెళ్లలో రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని డీసీసీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి కోరారు. చేవెళ్ల మండలం చనువల్లి, ఇక్కారెడ్డిగూడలో నాయకులతో కలిసి ప్రచారం చేశారు. డీసీసీ కార్యదర్శి పెంటయ్యగౌడ్, మండలాధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



కందుకూరు : నేదునూరులో మాట్లాడుతున్న రంజిత్‌రెడ్డి, పక్కన తీగల కృష్ణారెడ్డి



యాలాల : ప్రచారంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కాంగ్రెస్‌ను తిరుగులేని శక్తిగా తయారు చేయాలి

మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను తిరుగులేని శక్తిగా తయారు చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. గట్టుపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తుక్కుగూడలోని పార్టీ కార్యాలయంలో కేఎల్లార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారు మాట్లాడుతూ రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి, రాకేష్‌రెడ్డి, నాయకులున్నారు.

ఆల్విన్ కాలనీ, ఆర్కేపురం, హైదర్‌నగర్‌లో ప్రచారం

మియాపూర్/ఎల్‌బీనగర్/హైదర్‌నగర్ (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట డివిజన్ ఆల్విన్‌కాలనీలో కార్పొరేటర్ పూజిత నాయకులు, కార్యకర్తలతో కలిసి రంజిత్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. అదేవిధంగా రంజిత్‌రెడ్డి గెలుపునకు కాంగ్రెస్ శ్రేణులు మరింత కృషి చేయాలని పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధి ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఫేస్-1, 2లో రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్‌రెడ్డితో కలిసి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఇంటింటి ప్రచారం చేశారు.

కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు



మాట్లాడుతున్న సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 27 : మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పని అయిపోయిందంటున్న కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దని, ఒకరిద్దరు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు ఏమీ నష్టం లేదని, చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశం మన్‌సాన్‌పల్లి చౌరస్తాలో జరిగింది. సబితారెడ్డి పాల్గొని మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దామని, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలన్నారు. బీసీ బిడ్డ కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ విజయం ఖాయమని, మెజార్టీ కోసమే పనిచేయాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. రాజునాయక్, మల్లేష్‌యాదవ్, నర్సింహ, చంద్రయ్య, రమేష్, రవి, చంద్రశేఖర్‌రెడ్డి, రామ్‌రెడ్డి తదితరులున్నారు.

స్నాచర్లుగా మారిన డ్యాన్సర్లు

● ఇద్దరు అరెస్ట్.. గొలుసు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): తమలో ఉన్న కళను మెరుగుపరిచి ఉన్నత స్థానాలకు చేరాల్సిన డ్యాన్సర్లు పెడదారిపట్టి స్నాచింగ్ చేసి పోలీసులకు పట్టుబడ్డారు. ఇబ్రహీంపట్నం మల్లెలగూడ ప్రాంతానికి చెందిన గారాల ప్రసాద్‌గౌడ్ అలియాస్ డ్యాన్సర్ ప్రసాద్.. ఈవెంట్లలో డ్యాన్సర్‌గా పనిచేస్తున్నాడు. మల్లాపూర్ బాలాజీనగర్‌కు చెందిన వద్యావత్ గణేష్ కూడా డాన్సర్, ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరూ కలిసి సులభంగా డబ్బు సంపాదించేందుకు స్నాచింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 16న రాత్రి 7.30 ప్రాంతంలో నడుచుకుంటూ వస్తున్న మహిళ మెడలోని చెయిన్ స్నాచ్‌చేసి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి స్నాచింగ్ చేసిన బంగారు గొలుసు, యాక్టివా వాహనం, రెండు మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు శనివారం పోలీసులు తెలిపారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

మూడుచింతలపల్లి, ఏప్రిల్ 27 : కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్యాయం జరుగుతోందని, వారి సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైతుల సమస్యల పై రైతులతో పాటు ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి పోస్టుకార్డు ప్రదర్శన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు రైతులకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. రైతు సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం అందించిన సాగు నీరు, పంట పెట్టుబడి సాయం, సకాలంలో ఎరువులను కాంగ్రెస్ ప్రభుత్వం అందించకపోగా.. రైతు బీమాను ఎత్తివేయడం దురదృష్టకరమన్నారు. బీజేపీ.. రైతాంగ సమస్యలపై ఢిల్లీలో పదిహేను నెలలు ధర్నా చేసినందుకు 700 మందిని పొట్టనపెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతంగానికి కావాల్సిన నిరంతర విద్యుత్, సాగు నీటి సరఫరా, ఎరువుల పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, రైతు బీమాను అందించి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రైతులతో పాటు తాను పోస్టు కార్డులను సీఎం కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ వార్డుసభ్యులు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రైతులతో కలిసి పోస్టుకార్డులు ప్రదర్శిస్తున్న మల్లారెడ్డి

బీజేపీని గద్దెదించాలి

చౌదరిగూడ, ఏప్రిల్ 27: కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ, నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ పంచాయతీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారెడ్డి, బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య అన్నారు. శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో మేడేను పురస్కరించుకొని వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి, పెట్టుబడిదారులకు అనుకూలంగా మోదీ ప్రభుత్వం చట్టాలు చేసి కార్మికుల నడ్డి విరిచిందని ఆరోపించారు. కార్మిక సంఘాల నాయకులు లింగమయ్య, బాల్‌రాజ్, వీరేష్, రమేష్, షబ్బీర్, కార్మికులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

ఓటుహక్కును వినియోగించుకోవాలి



మహిళలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

చేవెళ్ల, ఏప్రిల్ 27 : ఓటువేయడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపీఎం శోభారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తిభవన్‌లో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటువేయడం బాధ్యతగా భావించాలన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటువేయాలన్నారు. ఎస్బీహెచ్ మేనేజర్ సంధ్య, సీసీలు సాగర్, మాణెయ్య, శ్రీనివాస్, షబ్బీర్, ప్రభాకర్, నర్సింలు, యాదయ్య, వైదేహి, సిబ్బంది సబితా, అరుణ, బాల్‌రాజ్, పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు


కవాతు చేస్తున్న పోలీసులు

యాచారం, ఏప్రిల్ 27 : ఎన్నికల సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ ఏ.నర్సింహారావు హెచ్చరించారు. శనివారం పలు గ్రామాల్లో స్పెషల్ పార్టీ పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభపెట్టినా, డబ్బు, మద్యం పంపిణీ చేసినా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలనికోరారు.

ఘనంగా ఉప్పల మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

షాబాద్, ఏప్రిల్ 27 : మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామంలో జరుగుతున్న ఉప్పల మైసమ్మవిగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. రెండో రోజు వేడుకల్లో భాగంగా మండపారాధన, చండీహోమం, విగ్రహాలకు అభిషేకం, ధాన్యాధివాసం, ఘృతాధివాసం, పుష్పాధివాసం, ఫలాధివాసం, శయాధివాసం, రాజోపచారాలు, మహోత్సవాలు తదితర కార్యక్రమాలను వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొలను ప్రభాకర్‌రెడ్డి, నాయకులు కొలను సుధాకర్‌రెడ్డి, వెంకటేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


చందన్‌వెల్లిలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాలు

కడ్తాల్ : కడ్తాల మండలం అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, ప్రత్యేక పూజలను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అన్మాస్‌పల్లి గ్రామానికిచెందిన రావుల పూజఫణీంద్రగౌడ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజలకు టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆయిళ్ల లక్ష్మమ్మ, పద్మశ్రీ, పలనేశ్, సుగంద్, కరుణశ్రీ, ఉమాదేవి, రేణుకాదేవి, కల్పనాదేవి, బబ్లు, రవి, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చూడాలి

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 27 : తాగు నీటి ఎద్దడి రాకుండా చూడాలని ఎంపీపీ ఖాజాఇద్రిస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి అధికారులకు సూచించారు. ఫరూఖ్‌నగర్ మండలం సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ ఖాజాఇద్రిస్‌అహ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావం వల్ల రాబోయే నెల రోజుల్లో నీటి సమస్య ఉత్పన్నం కావచ్చని అన్నారు. ఎంపీడీఓ బన్సీలాల్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా M/s ట్రూ లెగసీ డెవలపర్స్ LLP, అనునది ఒక లిమిటెడ్ లయబిలిటీ భాగస్వామ్యం, దీని కార్యాలయం 8-2-120/115/14, 3వ అంతస్తు, షాంగ్రిలా ప్లాజా, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇది వివిధ సేల్ డీడ్స్ క్రింద సేకరించబడినట్టి ఆస్తితో వ్యవహరించుటకు అనియంత్రిత హక్కులతో ఆస్తి (దిగువ షెడ్యూలులో వివరించిన ప్రకారం)కి ఏకైక మరియు పూర్తి యజమానిగా క్లెయిమ్ చేస్తోంది మరియు మా క్లయింట్ పేరున చార్జ్ కల్పిస్తూ ఆస్తిపై హక్కులు కల్పించుటకు భావిస్తోంది.
సదరు ఆస్తిపై ఎవరేని వ్యక్తి/వ్యక్తులు ఏదేని హక్కు, టైటిల్, వాటా, అక్షేపణ, క్లెయిమ్ లేదా ప్రయోజనం కలిగి ఉన్నచో, ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 10 (పది) రోజుల్లోగా) వాటిని డాక్యుమెంటరీ ఋజువులతో దిగువ సంతకందారుకు తెలియజేయగలరు, సదరు కాలం పూర్తి అయిన తర్వాత, మా క్లయింట్ సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన క్లెయిమ్‌లు లేదా ఆక్షేపణలు లేవని భావిస్తూ నా క్లయింట్ ముందుకు సాగుతారు.

ఆస్తి షెడ్యూలు:

1. దిగువ ప్లాట్లు మరియు సరిహద్దులు కలిగిన, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండలం, చిలకమర్రి గ్రామపంచాయతీలోని సర్వే నం.లు 181/A, 181/E, 181/EE, 181/A1, 182/U, 182/UU, 182/RU/2 & 182/RUU/2 లో గల ఎకరాలు 9.82 విస్తీర్ణం కలిగిన వ్యవసాయేతర భూమిపై M/s ట్రూ లెగసీ డెవలపర్స్ LLP ద్వారా చేపట్టబడిన "ట్రూ సెంట్రల్ 6ఎ బ్లాక్" మరియు "ట్రూ సెంట్రల్ 6 బి బ్లాక్"గా పిలువబడే ప్లాటెడ్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఏర్పడినట్టి స్థలంగా 16,146.30 చదరపు గజాలు విస్తీర్ణం కలిగిన అభివృద్ధిపరచబడినట్టి ఖాళీ భూమి ఆస్తి యావత్తు:

ప్లాట్ నం.	విస్తీర్ణం (చ.గ.లలో)	తూర్పు సరిహద్దు	పశ్చిమ సరిహద్దు	ఉత్తర సరిహద్దు	దక్షిణ సరిహద్దు
TC6P1-A1	520.62	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A2
TC6P1-A2	263.68	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A1	ప్లాట్ నం. A3
TC6P1-A3	242.32	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్ & ఇతరుల భూమి	ప్లాట్ నం. A2	ప్లాట్ నం. A4
TC6P1-A4	289.86	33'0 వెడల్పు రోడ్	ఇతరుల భూమి	ప్లాట్ నం. A3	ఇతరుల భూమి
TC6P1-A5	146.66	ప్లాట్ నం. A14	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A6	ప్లాట్ నం. A15
TC6P1-A15	278.80	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A5 & A14	ప్లాట్ నం. A16
TC6P1-A16	211.77	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A15	ప్లాట్ నం. A17
TC6P1-A17	215.56	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A16	33'0 వెడల్పు రోడ్
TC6P1-A18	271.11	ప్లాట్ నం. A39	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A19
TC6P1-A21	146.67	ప్లాట్ నం. A36	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A20	ప్లాట్ నం. A22
TC6P1-A22	146.67	ప్లాట్ నం. A35	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A21	ప్లాట్ నం. A23
TC6P1-A24	146.67	ప్లాట్ నం. A33	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A23	ప్లాట్ నం. A25
TC6P1-A25	146.67	ప్లాట్ నం. A32	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A24	ప్లాట్ నం. A26
TC6P1-A26	146.67	ప్లాట్ నం. A31	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A25	ప్లాట్ నం. A27
TC6P1-A27	146.67	ప్లాట్ నం. A30	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A26	ప్లాట్ నం. A28
TC6P1-A28	160.00	ప్లాట్ నం. A29	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A27	ఇతరుల భూమి
TC6P1-A29	178.94	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A28	ప్లాట్ నం. A30	ఇతరుల భూమి
TC6P1-A30	163.48	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A27	ప్లాట్ నం. A31	ప్లాట్ నం. A29
TC6P1-A31	162.67	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A26	ప్లాట్ నం. A32	ప్లాట్ నం. A30
TC6P1-A33	161.03	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A24	ప్లాట్ నం. A34	ప్లాట్ నం. A32
TC6P1-A34	160.21	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A23	ప్లాట్ నం. A35	ప్లాట్ నం. A33
TC6P1-A36	158.58	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A21	ప్లాట్ నం. A37	ప్లాట్ నం. A35
TC6P1-A37	157.76	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A20	ప్లాట్ నం. A38	ప్లాట్ నం. A36
TC6P1-A38	156.94	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A19	ప్లాట్ నం. A39	ప్లాట్ నం. A37
TC6P1-A41	152.45	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A44	ప్లాట్ నం. A42	ప్లాట్ నం. A40
TC6P1-A42	151.63	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A43	ప్లాట్ నం. B64	ప్లాట్ నం. A41
TC6P1-A43	146.67	ప్లాట్ నం. A42	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B63	ప్లాట్ నం. A44
TC6P1-A44	146.67	ప్లాట్ నం. A41	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A43	ప్లాట్ నం. A45
TC6P1-A45	240.00	ప్లాట్ నం. A40	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A44	33'0 వెడల్పు రోడ్
TC6P1-A51	240.00	ప్లాట్ నం. A46	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A50	33'0 వెడల్పు రోడ్
TC6P1-A57	240.00	ప్లాట్ నం. A52	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. A56	33'0 వెడల్పు రోడ్
TC6P1-A58	444.89	33'0 వెడల్పు రోడ్	ఇతరుల భూమి	ప్లాట్ నం. A59	33'0 వెడల్పు రోడ్
TC6P1-A59	851.14	33'0 వెడల్పు రోడ్	ఇతరుల భూమి	ప్లాట్ నం. B9 & B10	ప్లాట్ నం. A58
TC6P1-B2	176.00	ప్లాట్ నం. B17	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B1	ప్లాట్ నం. B3
TC6P1-B3	176.00	ప్లాట్ నం. B16	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B2	ప్లాట్ నం. B4
TC6P1-B4	176.00	ప్లాట్ నం. B15	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B3	ప్లాట్ నం. B5
TC6P1-B5	176.00	ప్లాట్ నం. B14	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B4	ప్లాట్ నం. B6
TC6P1-B6	176.00	ప్లాట్ నం. B13	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B5	ప్లాట్ నం. B7
TC6P1-B7	176.00	ప్లాట్ నం. B12	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B6	ప్లాట్ నం. B8
TC6P1-B8	176.00	ప్లాట్ నం. B11	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B7	ప్లాట్ నం. B9
TC6P1-B11	183.33	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B8	ప్లాట్ నం. B12	ప్లాట్ నం. B10
TC6P1-B12	183.33	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B7	ప్లాట్ నం. B13	ప్లాట్ నం. B11
TC6P1-B13	183.33	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B6	ప్లాట్ నం. B14	ప్లాట్ నం. B12
TC6P1-B14	183.33	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B5	ప్లాట్ నం. B15	ప్లాట్ నం. B13
TC6P1-B18	411.11	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B1	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B17
TC6P1-B19	328.89	ప్లాట్ నం. B36	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B20
TC6P1-B20	146.67	ప్లాట్ నం. B35	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B19	ప్లాట్ నం. B21
TC6P1-B23	146.67	ప్లాట్ నం. B32	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B22	ప్లాట్ నం. B24
TC6P1-B24	146.67	ప్లాట్ నం. B31	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B23	ప్లాట్ నం. B25
TC6P1-B25	146.67	ప్లాట్ నం. B30	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B24	ప్లాట్ నం. B26
TC6P1-B26	146.67	ప్లాట్ నం. B29	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B25	ప్లాట్ నం. B27
TC6P1-B27	146.67	ప్లాట్ నం. B28	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B26	ప్లాట్ నం. A55
TC6P1-B36	328.89	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B19	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B35
TC6P1-B37	328.89	ప్లాట్ నం. B54	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B38
TC6P1-B38	146.67	ప్లాట్ నం. B53	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B37	ప్లాట్ నం. B39
TC6P1-B39	146.67	ప్లాట్ నం. B52	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B38	ప్లాట్ నం. B40
TC6P1-B40	146.67	ప్లాట్ నం. B51	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B39	ప్లాట్ నం. B41
TC6P1-B41	146.67	ప్లాట్ నం. B50	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B40	ప్లాట్ నం. B42
TC6P1-B42	146.67	ప్లాట్ నం. B49	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B41	ప్లాట్ నం. B43
TC6P1-B43	146.67	ప్లాట్ నం. B48	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B42	ప్లాట్ నం. B44
TC6P1-B44	146.67	ప్లాట్ నం. B47	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B43	ప్లాట్ నం. B45
TC6P1-B45	146.67	ప్లాట్ నం. B46	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B44	ప్లాట్ నం. A49
TC6P1-B48	146.67	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B43	ప్లాట్ నం. B49	ప్లాట్ నం. B47
TC6P1-B54	328.89	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B37	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B53
TC6P1-B55	650.54	40'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B56
TC6P1-B56	291.76	40'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B55	ప్లాట్ నం. B57
TC6P1-B57	292.58	40'0 వెడల్పు రోడ్	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B56	ప్లాట్ నం. B58 & B69
TC6P1-B58	146.67	ప్లాట్ నం. B69	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B57	ప్లాట్ నం. B59
TC6P1-B59	146.67	ప్లాట్ నం. B68	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B58	ప్లాట్ నం. B60
TC6P1-B60	146.67	ప్లాట్ నం. B67	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B59	ప్లాట్ నం. B61
TC6P1-B61	146.67	ప్లాట్ నం. B66	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B60	ప్లాట్ నం. B62
TC6P1-B62	146.67	ప్లాట్ నం. B65	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B61	ప్లాట్ నం. B63
TC6P1-B63	146.67	ప్లాట్ నం. B64	33'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B62	ప్లాట్ నం. A43
TC6P1-B64	150.82	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B63	ప్లాట్ నం. B65	ప్లాట్ నం. A42
TC6P1-B65	150.00	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B62	ప్లాట్ నం. B66	ప్లాట్ నం. B64
TC6P1-B66	149.18	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B61	ప్లాట్ నం. B67	ప్లాట్ నం. B65
TC6P1-B67	148.36	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B60	ప్లాట్ నం. B68	ప్లాట్ నం. B66
TC6P1-B68	147.54	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. B59	ప్లాట్ నం. B69	ప్లాట్ నం. B67

2.దిగువ ప్లాట్లు మరియు సరిహద్దులు కలిగిన, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండలం, షాద్ నగర్ మునిసిపాలిటీలో, సోలీపూర్ గ్రామంలోని సర్వే నం.లు.57, 89, 91, 92, 93, 94, 105, 106 & 108 లో గల ఎకరాలు 21.375 కలిగిన వ్యవసాయేతర భూమిపై మెసర్స్ ట్రూ లెగసీ డెవలపర్స్ ఎల్ఎల్‌పి ద్వారా చేపట్టబడిన ట్రూ సెంట్రల్ 3గా పిలువబడే ప్లాటెడ్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఏర్పడినట్టి స్థలంగా 3,103.70 చదరపు గజాలు విస్తీర్ణం కలిగిన అభివృద్ధిపరచబడినట్టి ఖాళీ భూమి ఆస్తి యావత్తు:

ప్లాట్ నం.	విస్తీర్ణం (చ.గ.లలో)	తూర్పు సరిహద్దు	పశ్చిమ సరిహద్దు	ఉత్తర సరిహద్దు	దక్షిణ సరిహద్దు
68	258.66	ప్లాట్ నం. 49	40'0 వెడల్పు రోడ్	ఇతరుల భూమి	ప్లాట్ నం. 67
94	173.33	ప్లాట్ నం. 95	ప్లాట్ నం. 93	ప్లాట్ నం. 91	40'0 వెడల్పు రోడ్
95	173.33	ప్లాట్ నం. 96	ప్లాట్ నం. 94	ప్లాట్ నం. 90	40'0 వెడల్పు రోడ్
104	181.77	ప్లాట్ నం. 103	ప్లాట్ నం. 105	ప్లాట్ నం. 99	40'0 వెడల్పు రోడ్
140	165.00	ప్లాట్ నం. 145	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. 139	ప్లాట్ నం. 141
141	165.00	ప్లాట్ నం. 144	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. 140	ప్లాట్ నం. 142
144	165.00	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. 141	ప్లాట్ నం. 145	ప్లాట్ నం. 143
205	200.76	ఇతరుల భూమి	ప్లాట్ నం. 206	40'0 వెడల్పు రోడ్	ఇతరుల భూమి
207	292.82	ప్లాట్ నం. 206	ప్లాట్ నం. 208	40'0 వెడల్పు రోడ్	ఇతరుల భూమి
208	328.21	ప్లాట్ నం. 207	ప్లాట్ నం. 209	40'0 వెడల్పు రోడ్	ఇతరుల భూమి & రోడ్
215	165.00	ప్లాట్ నం. 209	ప్లాట్ నం. 214	ప్లాట్ నం. 210	రోడ్
217	342.22	ఇతరుల భూమి	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. 216	40'0 వెడల్పు రోడ్
218	199.28	ఇతరుల భూమి	ప్లాట్ నం. 219	40'0 వెడల్పు రోడ్	ఇతరుల భూమి
249	146.66	ప్లాట్ నం. 240	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. 248	ప్లాట్ నం. 250
250	146.66	ప్లాట్ నం. 239	40'0 వెడల్పు రోడ్	ప్లాట్ నం. 249	ప్లాట్ నం. 251
మొత్తం	3,103.70				

28-04-2024

సం/-
ఆర్. ఎల్లారెడ్డి
ఆర్. వర లక్ష్మి
మెస్సర్స్ ఎల్ల లీగల్, అడ్వకేట్స్
302, మా నివాస్, ప్లాట్ నం.90/ఎమ్‌ఐజి, ఫేజ్-2, ధర్మారెడ్డి కాలనీ, హైదర్‌నగర్,
ఇ-మెయిల్ : yellareddy@yellalegal.com: Mobile : 9246530551

కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కసిరెడ్డి, రవి

ఆమనగల్లు/కడ్తాల్, ఏప్రిల్ 27 : కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని, దేశంలో కాంగ్రెస్ ప్రభంజనం మొదలైందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, అన్నారు. ఆమనగల్లు మండలం అయ్యసాగర్ గేటు సమీపంలోని డీఎంకే పంక్షన్ హాల్‌లో శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా అధ్యక్షతన ఆమనగల్లు, కడ్తాల మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు రవి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి జక్కుల చిత్తరంజన్ దాస్, లోక్‌సభ ఎన్నికల నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఇందిరాశోభన్ మాట్లాడుతూ మోదీ సర్కార్‌కు పతనం తప్పదని, దేశ భవిష్యత్తును కాంక్షించి ప్రజలంతా కాంగ్రెస్‌కు ఓటు వేయాలని వారు పిలుపు నిచ్చారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, కార్యదర్శి సూదిని రాంరెడ్డి, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీలు కమ్లీమోత్యానాయక్, అనితవిజయ్, నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బీక్యానాయక్, శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కడ్తాల మండలం కానుగుబాయి, పోచమ్మగడ్డ తండా, గానుమర్ల తండా, జంగారెడ్డిపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు జర్పుల లక్‌పతినాయక్, జంతుక శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, తదితరులు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీజేపీకి ఓటమి తప్పదు


మాట్లాడుతున్న సంపత్‌కుమార్, పక్కన వీర్లపల్లి, తదితరులు

షాద్‌నగర్, ఏప్రిల్ 27 : లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటమి తప్పదని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాసంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఘోర ఓటమిని చవి చూస్తుందన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ గెలుపు ఖాయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అస్త్రాలు లేకుండానే వీర్లపల్లి శంకర్ సునాయాసంగా గెలుపొందారన్నారు. ఈ నెల 29 నుంచి షాద్‌నగర్ పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో ఎన్నికల కరపత్రాలను విడుదల చేస్తామని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, పర్యవేక్షకులు మధుసూదన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఎల్లనమోని యాదయ్య, చెంది తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సిద్దాపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో అడుగడుగునా మోసం


జెండాను ఎగురవేస్తున్న కిషన్‌రెడ్డి


ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 27 : తెలంగాణ తొలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అడుగడుగునా మోసం జరిగిందని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఇబ్రహీంపట్నంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్లలో తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేష్, జడ్పీటీసీ జంగమ్మ, మండల అధ్యక్షుడు బుగ్గరాములు, పాల్గొన్నారు.

కందుకూరు : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ జెండాలను బీఆర్ఎస్ నేతలు జి.లక్ష్మీనర్సింహ్మారెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎస్ సురేందర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ డి.చంద్రశేఖర్ ఎగురవేశారు. అనంతరం చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలుపునకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నాయకులు అనేగౌని అంజయ్య గౌడ్, దశరథ, కార్తీక్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఆ పార్టీ జెండాను డీసీఎంఎస్ చైర్మెన్ కృష్ణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బి. నర్సింలు, మండల వైస్ ఎంపీపీ. కర్నె శివప్రసాద్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పాలశీతలీకరణ కేంద్రం ఎదుట నిర్వహించిన వేడుకల్లో డీసీసీ డైరెక్టర్ గంప వెంకటేశ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డితో కలిసి జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, ఎంపీటీసీలు బొప్పిడి గోపాల్, లచ్చిరామ్‌నాయక్, ప్రియ రమేశ్, జోగు వీరయ్య, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే గిరిజనులకు న్యాయం



మాట్లాడుతున్న అమర్‌సింగ్ తిలావత్

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 27: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని కేంద్ర మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్ అన్నారు. పట్టణంలోని ఓ గార్డెన్‌లో శనివారం జిల్లా గిరిజన మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే దేశానికి రక్షణ ఉంటుందని అన్నారు. డీకే అరుణ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సేవాలాల్ ఫొటోను పక్కకు పెట్టి అవమానించారని ఆరోపించారు. అరుణ గెలిస్తే గిరిజనులకు గుర్తింపు వస్తుందని గిరిజన మోర్చా నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మేంద్రనాయక్ తెలిపారు.

కొందుర్గు : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలనే దేశానికి శ్రీరామరక్ష అని మహబూబ్‌నగర్ బీజేపీ అభ్యర్థి డీకె అరుణ అన్నారు. మండల పరిధిలోని లాలాపేట్, ఉమ్మెంత్యాలలో కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ మోదీ ప్రభుత్వాన్ని మూడో సారి కోరుకుంటున్నారని అన్నారు. శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన రామకృష్ణరెడ్డి, సత్యనారాయణ రెడ్డి బిజెపిలో చేరారు. అలాగే మొహుల్‌గిద్ద, చింటోడ్, వెలిజర్ల గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు.

నందిగామ : నర్సప్పగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కాట్న సురేందర్, తెలుగుదేశం నాయకుడు ఎంకిర్యాల నర్సింలు గౌడ్ పలువురు నాయకులు డి. కె అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు.

పరిశోధనలు అభినందనీయం

మొయినాబాద్ రూరల్, ఏప్రిల్ 27 : కళాశాలల్లో విద్యార్థులు పరిశోధనలకు ప్రాధాన్యతను ఇవ్వడం అభినందనీయమని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ వైస్‌చైర్మన్ విక్రంరెడ్డి అన్నారు. ఆ యూనివర్సిటీకి చెందిన కాసర్ల శ్రావణి గణితశాస్త్రంలో 'న్యూమెరికల్ ట్రీట్మెంట్ ఆఫ్ కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్ ఫ్లో' అనే అంశంపై ఆచార్య సుందర్‌రాం, మహ్మద్ షమ్‌షుద్దీన్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. సతీష్‌కుమార్ అనే మరో విద్యార్థి కంప్యూటర్ సైన్స్ విభాగంలో 'డిజైనింగ్ ఆఫ్ డేటా సెక్యూరిటీ ఎన్క్రిప్షన్ ఆల్గోరిథం యూజింగ్ హైబ్రిడైజేషన్ ఆఫ్ ట్రెడిషనల్ ఎన్క్రిప్షన్ మెథడ్స్ ఇన్ క్లౌడ్ ఎన్విరాన్మెంట్ అనే అంశంపై ప్రొఫెసర్ రమేష్ బాబు పర్యవేక్షణలో పరిశోధన చేశారు. వారిని శనివారం విక్రంరెడ్డి అభినందించారు. పరిశోధనలు చేసే వారికి పూర్తి సహాయసహకారాలుంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డి, రిజిస్టార్ ఆచార్య రవీందర్, కంట్రోల్ ఆఫ్ ఎక్జామినేషన్స్ ప్రొఫెసర్ జగదీశ్వర్, రీసర్చ్ డీన్ ఆచార్య క్రిస్టోఫర్, సైన్స్ డీన్ ఆచార్య సుందర్, ప్రొఫెసర్ రాజు, ఇతర అధ్యాపక బృందంతో పాటు పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్ షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

ఆమనగల్లు/మాడ్గుల, ఏప్రిల్ 27 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షో కార్యక్రమానికి ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేశ్, జర్పుల దశరథ్ నాయక్, అనురాధపత్యనాయక్, మాడ్గుల వైస్‌ఎంపీపీ శంకర్‌నాయక్, ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

పాముకాటుతో రైతు మృతి

తలకొండపల్లి,ఏప్రిల్ 27: పాము కాటుకు రైతు మృతి చెందిన సంఘటన తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మాధు రవీందర్‌రెడ్డి(55) జొన్న పంట వద్దకు వెళ్లాడు. చేనులో ఉన్న పక్షులను పారదోలే క్రమంలో పాము కాటు వేసింది. దీంతో రవీందర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు.


సాయిచరణ్‌ను సన్మానిస్తున్న ఎమ్మార్వో

సాహస బాలుడికి సన్మానం

నందిగామ, ఏప్రిల్ 27 : అలెన్ పరిశ్రమలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరుగురు కార్మికులను కాపాడి సాహస బాలుడు సాయిచరణ్‌ను శనివారం ఎమ్మార్వో రాజేశ్వర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్‌గౌడ్, రోజా ఇతర సిబ్బంది సన్మానించారు.

సంక్షిప్తం

యాచారం : లోక్‌సభ ఎన్నికల్లో యాచారం భారీ మోజార్టీ సాధించడం కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహా అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

మొయినాబాద్ రూరల్ : విశ్వకర్మ సంఘం అభివృద్ధికి కృషి చేస్తే రుణపడి ఉంటామని మొయినాబాద్ మండల విశ్వకర్మసంఘం సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కోరారు. ఎన్నికల ప్రచారం కోసం శనివారం అమ్డాపూర్ గ్రామానికి వచ్చిన ఆయనను సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.

చౌదరిగూడ : బీజేపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా మచ్చసుధాకర్‌రావును ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నియమించినట్లు ప్రధాన కార్యదర్శి ప్రేమిందర్‌రెడ్డి ఉత్తర్వులుజారీ చేశారు.

కందుకూరు : బాచుపల్లి గ్రామానికి చెందిన తేజశ్విని, అనేగౌని శృతిలు నేదునూరు ఆదర్శ జూనియర్ కళాశాలలో టాప్ ర్యాంకు సాధించారు. వారికి బాచుపల్లి మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. నగదును అందజేస్తున్నట్లు తెలిపారు.

కడ్తాల్: రేఖ్య తండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వర్త్యావత్ గాంస్యనాయక్(75)అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాళులర్పించారు.

యాచారం: ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విరాట్‌రుషి, గండ్ల శ్రీనాథ్‌లను అనే విద్యార్థులను శనివారం చింతపట్ల గ్రామానికి చెందిన బీఆర్ అంబేద్కర్ అభిమానసంఘనాయకులు సత్కరించారు.

క్రైం కార్నర్

చెరువులో పడి వృద్ధుడి మృతి

నందిగామ, ఏప్రిల్ 27 : చెరువులో పడి ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలోని అంబపురం చెరువులో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అగ్గి సుధాకర్(69) అనే వృద్ధుడు శుక్రవారం సాయంత్రం సమయంలో కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం అంబపురం చెరువు వద్దకు వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి చనిపోయాడు. శుక్రవారం రాత్రి నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో వెతికారు. శనివారం ఉదయం నందిగామ చెరువులో అతని శవం కనిపించడంతో ఈతగాడితో మృతదేహాన్ని వెలికితీసారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటి ఆసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు..

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 27 : విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందిన సంఘటన ఫరూఖ్‌నగర్ మండలం మధురాపూర్‌లో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ప్రతాప్‌లింగం కథనం ప్రకారం మధురాపూర్ గ్రామానికి చెందిన నంద్యాల జంగారెడ్డి(56) అనే రైతు శనివారం ఉదయం తాను కౌలుకు చేస్తున్న పొలం వద్దకు వెళ్లాడు. గట్టుపై నుంచి వెళ్తుండగా అప్పటికే తెగి పడిన విద్యుత్ వైరుపై కాలు వేయడంతో విద్యుదాఘానికి గురై అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడి భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

● 29 తులాల బంగారం, 2 కిలోల వెండి, నగదు స్వాధీనం

ఆదిభట్ల, ఏప్రిల్ 27 : వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఓ పాత నేరస్థుడిని పోలీసులు అరెస్టు చేసి అతడి నుంచి 29 తులాల బంగారం, రెండు కిలోలవెండితో పాటు రూ.58వేల నగదును స్వాధీనం చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. నిందితుడిపై ఈనెల 11న మన్నెగూడలోని ఎస్ఎస్ఆర్ నగర్ కాలనీలో ఓ ఇంటి తాళం పగల గొట్టి చోరీకి పాల్పడిన కేసుతో పాటు పలు పోలీస్టేషన్లలో 20 కేసులు నమోదయ్యాయని పలుమార్లు జైలు శిక్షను అనుభవించాడని పోలీసులు తెలిపారు. శనివారం ఆదిభట్ల పోలీస్‌స్టేషన్‌లో మహేశ్వరం డీసీపీ సునితారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవి రాజు సమక్షంలో ఆదిభట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. శనివారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో ఎస్ఐ కృష్ణయ్య తన బృందంతో మన్నెగూడ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పల్సర్ బైక్‌పై వచ్చిన వ్యక్తి పోలీసులను చూసి అనుమానస్పద రీతిలో వెనుతిరిగాడు. పోలీసులు అతన్నిఅదుపులోకి తీసుకొని విచారించగా మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ మండలం జిన్నారంకు చెందిన ముద్దంగి భీమేష్(23) అని, నాంపల్లి లేబర్ అడ్డా కేంద్రంగా ఉంటూ రాత్రి వేళలలో ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిసిందన్నారు.

వృద్ధురాలి హత్య కేసులో నిందితుడి అరెస్టు

ఆదిభట్ల, ఏప్రిల్ 27: వృద్ధురాలి హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని ఆదిభట్ల పోలీసులు శనివారం అరెస్టు చేశారు. మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 18న బాలాపూర్ మండలం నాదర్‌గుల్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో ఉంటున్న గడ్డం కళావతి(76)మృతి చెందింది. కేసు దర్యాప్తు చేపట్టిన ఆదిభట్ల పోలీసులు పరిసర ప్రాంతాలలో ఉండే సీసీ పుటేజీలను పరిశీలించారు. ఈనెల 17న ఓ వ్యక్తి స్కూటీపై వచ్చినట్లు గుర్తించారు. స్కూటీ రిజిస్టర్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేయగా మృతురాలి చిన్న కూతురు రజిని దగ్గర డ్రైవర్‌గా పనిచేసే జీడిమెట్లకు చెందిన రత్న అశోక్‌రెడ్డిగా గుర్తించారు. ఈనెల 17న సాయంత్రం 6 గంటలకు వృద్ధురాలి ఇంటికి వెళ్లి గొంతునులిమి చంపేశాడు. ఆమె ఒంటిపై ఉన్న ఆరు బంగారు గాజులు తీసుకెళ్లి ప్రగతి నగర్‌లో ఉండే తనకు తెలిసిన వ్యక్తి మంజులారెడ్డి ద్వారా అమీర్‌పేట్‌లోని బెన్కా గోల్డ్ కంపనీలో అమ్మేశాడు. నిందితుడి నుంచి పోలీసులు వాహనం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

పేలుడు పదార్థాలు స్వాధీనం

చౌదరిగూడ, ఏప్రిల్ 27 : అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్న పేలుడు పదార్థాలను జిల్లేడ్ చౌదరిగూడ పోలీసులు శనివారం తూంపల్లి గ్రామశివారులో స్వాధీనం చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం కొల్లూర్ గ్రామానికి చెందిన వడ్డె నరేష్ (28), వడ్డె శ్రీకాంత్(24) తూంపల్లి శివారులో అక్రమంగా బ్లాస్టింగ్ చేసి రాళ్లకు హోల్స్ చేస్తున్నారు. వారినుంచి ఓ ట్రాక్టర్ కంప్రెషర్, 52 జిలెటిన్ స్టిక్స్, 56 డిటోనేటర్లు వైర్లు, ఒక బ్యాటరీ, పది మీటర్ల బైడింగ్ వైరు, మూడు ఐరన్ డ్రిల్లింగ్ రాడ్స్, కమ్‌ప్రెషర్, జాకీలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి